నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
సోమవారం | మే 13, 2024 | www.navatelangana.com

ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-బోథ్



మండల కేంద్రంలోని పార్లమెంటు ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాజర్షిషా పరిశీలించారు. అలాగే నియోజకవర్గంలో 35 కౌంటర్లులను పరిశీలించారు. అలాగే వివిధ స్థాయిలో విధులకు వెళుతున్న అధికారులకు ఎన్నికల గురించి వివరించారు. అలాగే జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని అన్నారు. నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను అధికారులు తరలించారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి ఖుష్బు గుప్తా పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టణ ఎస్ఐ జి.రాజశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను తమ సిబ్బందితో పర్యవేక్షించారు. పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది, ఓటర్లకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలింగ్, మున్సిపల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈసీ నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. ఎస్ఐతోపాటు పోలింగ్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



ఓటేద్దాం.. పదండి..!



- నేటి ఉదయం 7గంటల నుంచే ప్రారంభం
- సిర్పూర్,ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో 4గంటలకే ముగింపు
- ఏదైని ఒక గుర్తింపు కార్డు తీసుకెళ్లడం తప్పనిసరి
- ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో 16,50,175ఓట్లు
- పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసిన ఎన్నికల అధికారులు

ఆదిలాబాద్ లోక్‌సభ ఎన్నికకు సమయం రానే వచ్చింది. మరికొన్ని క్షణాల్లో పోలింగ్ ప్రారంభం కానుంది. ఓట్లన్ని ఈవీఎంలలో నిక్షిప్తం కానున్నాయి. సోమవారం ఉదయం పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఇప్పటికే ఈవీఎంలు, ఓటింగ్ మిషన్లు, ఇతరాత్ర పోలింగ్ సామగ్రి కేంద్రాల్లో సిద్ధంగా ఉండగా.. ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రారంభించేందుకు పోలింగ్ అధికారులు సిద్ధమయ్యారు. ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో ఏడు నియోజకవర్గాలు ఉండగా సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో మాత్రం ఉదయం 7గంటలకు పోలింగ్ మొదలై సాయంత్రం 4గంటలకు ముగియనుంది. మిగితా ఆదిలాబాద్, బోథ్, ఖానాపూర్, నిర్మల్, ముధోల్ నియోజకవర్గాల్లో మాత్రం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు కొనసాగనుంది. ఇందుకు లోక్‌సభ పరిధిలో 12మంది అభ్యర్థులు బరిలో ఉండగా.. 16,50,175మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకు 2200 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసిన వివిధ సౌకర్యాలు కల్పించింది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ లోక్‌సభ ఎన్నికకు తరుణం ఆసన్నమైంది. మరి కొన్ని క్షణాల్లో పోలింగ్ జరగనుంది. ఇందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఆదివారం ఆయా జిల్లాల వారీగా పంపిణీ కేంద్రాల నుంచి ఈవీఎంలు, ఓటింగ్ మిషన్లు, ఇతరాత్ర సామగ్రిని పీఓలు, ఏపీఓలు పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లారు. పోలీసు భద్రత నడుమ ప్రత్యేక వాహనాల్లో వీటిని తరలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో నిరంతరం పోలింగ్ సరళిని పర్యవేక్షించేందుకు సీసీ కెమెరాలు బిగించారు. ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు మైక్రో అబ్జర్వర్లను నియమించారు. రూట్ అధికారులు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. ముఖ్యంగా పోలింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం ముందస్తుగానే ఇంటింటికి పోలింగ్ చీటీలు పంపిణీ చేపట్టింది. ఓటర్లను ఆకట్టుకోవడానికి జిల్లాలో కొన్నింటిని మాడల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ముఖ్యంగా ఎండకాలం దృష్ట్యా ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ పాట్లాలు, నీడ కోసం టెంట్ సౌకర్యం, తాగునీరు, ఫ్యాన్లు తదితర వాటిని సమకూర్చారు. మరోపక్క పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు భారీ బందోబస్తు చేపట్టనున్నారు. సమస్మాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించేందుకు పోలీసుశాఖ సంసిద్ధమవుతోంది. ఇప్పటికే ఆ శాఖ ఉన్నతాధికారులు పోలీసులకు పలు సూచనలు చేశారు.

పోలింగ్ శాతంపైనే దృష్టి

పోలింగ్‌శాతం పెంచడంపై అధికార యంత్రాంగం తొలి నుంచి దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఇప్పటికే కళాజాత బృందాలు, అధికారుల ద్వారా చైతన్య కార్యక్రమాలు చేపట్టింది. ఆదిలాబాద్ లోక్‌సభ పరిధిలో 16,50,175మంది ఓటర్లు ఉండగా పురుషులు 804875మంది, మహిళలు 845213, ఇతరులు 87 మంది ఓటర్లు ఉన్నారు. లోక్‌సభ పరిధిలో 2200పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేయగా పీఓలు 2637, ఏపీఓలు 2637మంది, ఓపీఓలు 5274లను నియమించారు. మరోపక్క గత పార్లమెంటు ఎన్నికల్లో 77.9 పోలింగ్‌శాతం నమోదు కాగా.. ఈ సారి అంతకంటే ఎక్కువ నమోదు కావడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారిస్తోంది. ఇప్పటికే స్వీప్ ద్వారా పల్లె, పట్టణాల్లో ప్రచారం నిర్వహించారు. 80 సంవత్సరాలు దాటిన వృద్దులకు ఇంటి నుంచే ఓటు వేసే ఏర్పాటును కల్పించగా.. మిగితా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా పల్లెల కంటే పట్టణాల్లోనే పోలింగ్ శాతం తక్కువగా నమోదవుతుండటంతో అధికార యంత్రాంగం ఈ సారి ప్రత్యేక దృష్టిసారిస్తోంది. ఎన్నికల సంఘం ఆమోదించిన 15గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లడం తప్పనిసరి అని అధికారులు చెబుతున్నారు.

లోక్‌సభ పరిధిలో ఓటర్ల వివరాలు ఇవి

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
సిర్పూర్	114522	114567	12	229101
ఆసిఫాబాద్	112788	114404	16	227208
ఖానాపూర్	109685	114825	13	224523
ఆదిలాబాద్	119848	125283	06	245137
బోథ్	102458	108852	03	211313
నిర్మల్	121991	136304	19	258314
ముధోల్	123583	130978	18	254579

పవన్ కళ్యాణ్ ఫ్యాన్ రాకేష్ ఆజాద్ అనారోగ్యం మృతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఓ యువకుడు అకాల మరణం పలువురిని తీవ్రదిగ్భ్రాంతి గురిచేసింది. పట్టణంలోని మహాలక్ష్మివాడకు చెందిన మాదస్తు రాకేష్ (ఆజాద్)(30) అనారోగ్య కారణాలతో ఆదివారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఆ యువకుడు బీఆర్ఎస్ పార్టీలో జోగు రామన్న వెంట ఉంటూ చురుకుగా పనిచేశారు. అలాగే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్‌గా ఉంటూ పలు కార్యక్రమాలు సైతం చేశారు. సోషల్ మీడియాలో ఎప్పుడు యాక్టివ్‌గా ఉండే ఈ యువకుడు చిన్న వయస్సులో మరణించడం పట్ల విచారం వ్యక్తం చేస్తున్నారు. శనివారం రాత్రి వాట్సప్ స్టేటస్‌లో ఓటు వేయండి ఓటు హక్కును వినియోగించుకోండి అంటూ పెట్టారు. తీరా తెల్లవారు జామున ఆయన లేకపోవడం బాధకరమని పలువురు ప్రగఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

పోలింగ్ కేంద్రాలు సందర్శించిన ఎస్పీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన తర్వాత ఆదివారం సాయంత్రం జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పీ సురేష్ కుమార్ పరిశీలించారు. ఆసిఫాబాద్ మండలంలోని చిర్రకుంట, తుంపల్లితోపాటు కాగజ్‌నగర్ మండలంలోని కోసిని, నజ్రుల్ నగర్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూ పద్ధతిని పాటించేలా చూడాలన్నారు. ఉదయం 7 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించాలన్నారు. సెంటర్‌కు 100 మీటర్లలోపు పార్టీలకు చెందిన ప్రతినిధులను అనుమతించరాదని, 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. ఎవరైనా అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ డీఎస్పీలు కరుణాకర్, సదయ్య సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బొట్టు పెట్టి మంగళహారతితో ఎన్నికల సిబ్బందికి స్వాగతం

- ప్రత్యేక ఆకర్షనగా దేవాపూర్ మహిళా పోలింగ్ కేంద్రం



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ 13వ పోలింగ్ కేంద్రాన్ని మహిళ మాడల్ పోలింగ్ కేంద్రంగా ప్రకటించారు. సోమవారం నిర్వహించే పార్లమెంటు ఎన్నికల నిర్వహనకు హజరైన ఎన్నికల సిబ్బందికి స్థానిక మహిళలు ఆదివారం సాయంత్రం బొట్టుపెట్టి స్వాగతం పలికారు. ఈ పోలింగ్ స్టేషన్ పరిధిలోని పంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి కవిత ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బందికి ఘన స్వాగతం పలికారు. దింసా నృత్యం, సన్నాయి మేళ తాళాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో సిబ్బంది దేవాపూర్‌లోని పోలింగ్‌స్టేషన్‌లో అన్నింటిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మేల తాళాలుతో పోలింగ్ సిబ్బందికి ఘన స్వాగతం పలకడంతో పాటు వారికి షర్బత్ అందించి ఉత్తమ పోలింగ్ నిర్వహించవలసిందిగా ఆహ్వానం పలికారు. ఏర్పాట్లను చూసిన పోలింగ్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఈ పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. దేవాపూర్ రెండవ సెక్టార్ పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లలో సౌకర్యాలు ఏర్పాటు చేయడం పట్ల సెక్టార్ ఆఫీసర్ ఐనాల సైదులు సంతృప్తి వ్యక్తం చేశారు.

పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

నవతెలంగాణ-తాండూర్

ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం సాయంత్రం ఎన్నికల సిబ్బంది పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. పోలింగ్ స్టేషన్‌ల వద్ద ఎన్నికల అధికారులకు స్థానిక పంచాయతీ అధికారులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు 1190 మంది ఎన్నికల సిబ్బందిని నియమించారు. ఏడు మండలాల్లో మొత్తం 227 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 33 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లుగా, 9 నక్సల్ ప్రభావిత ప్రాంతాలపోలింగ్ స్టేషన్లుగా గుర్తించారు. 34, 152 , 174, 195 పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రతను దష్టిలో ఉంచుకొని పోలింగ్ స్టేషన్లో వద్ద టెంటు మంచినీరు సదుపాయం కల్పించారు. పోలింగ్‌స్టేషన్‌ల వద్ద మహిళలు పురుషులు వేరువేరు క్యూలైన్లలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా రాంపులను ఏర్పాటు చేశారు.



పిడుగు పాటుకు ఒకరి మృతి

- ఆరుగురికి గాయలు, ఒకరి పరిస్థితి విషమం
- చికిత్స పొందుతున్న క్షతగాత్రులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్, జైనథ్

మండలంలోని గిమ్మ గ్రామంలో పిడుగు పాటుకు ఒకరు మృతి చెందగా ఆరుగురికి గాయాలయ్యాయి, అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని ఎస్సై పురుషోత్తం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీనికి తోడు పిడుగులు పడటంతో ఒక్కసారిగా ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ సమయంలో గిమ్మ గ్రామ శివారులోని నర్సరీలో ఎంపీటీసీ కోల భోజన్న, మామిడిపల్లి కిరణ్, టింగేని రమేష్, సంటెన్న, కుందేని రమేష్, భీంరావు, అమ్ములు రమేష్ ఏడుగురు ఉండగా ఒక్కసారిగా సాయంత్రం సమయంలో వాతావరణంలో పెను మార్పులు సంభవించి ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. వారందరూ చెట్టు కింద తలదాచుకునేందుకు వెళ్లగా పిడుగుపడింది. ఈ ఘటనలో వారికి గాయాలు కాగా స్థానికులు అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మామిడిపెల్లి కిరణ్(44) మృతి చెందాడు. సంటెన్న పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. మరో ఐదుగురు చికిత్స పొందుతున్నారు. కిరణ్ మృతి పట్ల కుటుంబీకులు కన్నీటి పర్యాంతమయ్యారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా విషాధచ్ఛాయలు అలుముకున్నాయి.

బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి జోగు రామన్న

జైనథ్ మండలంలోని గిమ్మ గ్రామానికి చెందిన పలువురు పిడుగుపాటుకు గురికాగా వారు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే పాయల్ శంకర్ వేరువేరుగా రిమ్స్‌కు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగడా సానుభూతి తెలిపారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్యపరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఉరుములు, మెరుపులు సంభవించిన సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా డీఎస్పీ జీవన్‌రెడ్డి సైతం అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఘటనపై ఆరాతీశారు.





సమస్యలు పరిష్కరిస్తేనే ఓట్లు వేస్తాం...

- త్రీపేజ్ కరెంట్, బీటీ రోడ్డు వేస్తేనే ఓటు వేస్తాం
- ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన బాబ్జిపేట్ గ్రామస్తులు



నవతెలంగాణ-ఇచ్చోడ

మండలంలోని బాబ్జిపేట్ గ్రామానికి త్రీపేజ్ కరెంట్, బీటీ రోడ్డు సమస్యలు పరిష్కరిస్తేనే ఓట్లు వేస్తామని ఆదివారం గ్రామస్తులు ఫ్లెక్సీలను ఆదివారం ఏర్పాటు చేశారు. గ్రామానికి రోడ్డు, త్రీపేజ్ కరెంటు సౌకర్యం కల్పిస్తేనే ఓట్లు వేస్తామని అన్నారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ తూకరాం, ఎంపీడీఓ లక్ష్మణ్, సీఐ భీమేష్, ఎస్సై నరేష్ గ్రామానికి వెళ్లి గ్రామా ప్రజలతో మాట్లాడారు. గ్రామస్తులు ఉన్నతాధికారులు నుంచి హామి కోరారు. త్రీపేజ్ విద్యుత్, బీటీ రోడ్డు ఎన్నికల అనంతరం గ్రామాన్ని సందర్శించి, బాబ్జిపేట్ గ్రామస్తుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఫోన్‌లో తెలిపినట్లు గ్రామ నాయకులు గుండాల రమేష్ తెలిపారు, వందశాతం పోలింగ్ నమోదు చేస్తామని అధికారులకు గ్రామస్తులు తెలిపారు.

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశాం

నవతెలంగాణ-కాసిపేట

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో సోమవారం నిర్వహించే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎన్నికల సిబ్బంది, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని సదుపాయాలు కల్పించామని జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోస్ తెలిపారు. ఆదివారం మండలంలోని సోమగూడెం(కె) గ్రామ పంచాయతీలోని లంబడితండా(కె) మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని డీసీపీ అశోక్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం ఉదయం 7 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, నీడ, ఫ్యాన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, వాలంటీర్ల ఏర్పాటుతో పాటు అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, గర్భిణులు, వయోవృద్ధులు, దివ్యాంగుల కొరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు, ప్రత్యేక వరుసలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు.



పోలింగ్ కేంద్రాలకు తరలిన సామాగ్రి





- పిల్లలతో వచ్చిన వచ్చిన సిబ్బంది

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఆసిఫాబాద్ నియోజకవర్గంలో విధులు నిర్వహించే సిబ్బంది ఆదివారం జిల్లా కేంద్రంలోని పీటీజీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి సామాగ్రి తీసుకొని బయలుదేరి వెళ్లారు. ఉదయం నుండి పంపిణీ కేంద్రానికి సిబ్బంది చేరుకోగా సిబ్బందికి విధుల కేటాయింపుతో పాటు వారికి అవసరమైన సూచనలు చేశారు. విధులు నిర్వహించడానికి చిన్న పిల్లలతో సిబ్బంది పంపిణీ కేంద్రానికి చేరుకున్నారు. గతంలో ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని దరఖాస్తు పెట్టుకోగా వారిలో అర్హత కల్గిన వారికి మాత్రమే విధులనుండి మినహాయింపు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ లు ఎన్నికల సిబ్బంది వాహనాలు ప్రారంభించారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
సోమవారం | మే 13, 2024 | www.navatelangana.com

పోలింగ్ బూత్ పరిశీలన

నవతెలంగాణ-ఉట్నూర్



ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ మురళీధర్, గ్రామపంచాయతీ ఈఓ శంకర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో మొత్తం 73 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. ప్రజలు ఉదయం 7గంటల నుంచి సాయత్రం 6గంటల వరకు తమ తమ బూత్‌ల వద్ద ఓట్లు ప్రశాంతమైన వాతావరణంలో వేసుకొని పోలింగ్ అధికారులకు సహకరించాలని కోరారు.

ఎన్నికల విధుల్లో ఒకే చోట ఎస్సై అన్నదమ్ములు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



జిల్లా కేంద్రంలోని టీటీడీసీ కేంద్రంలో ఈవీఎం మిషన్ల పంపిణీ ప్రక్రియ ఆదివారం చేపట్టారు. దీంట్లో భాగంగా ఆయా మండల పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సీఐలు విధుల నిర్వహణలో భాగంగా అక్కడికి వచ్చారు. అయితే ఎన్నికల విధుల్లో ఇద్దరు ఎస్సైలు పాల్గొనగా, వారిద్దరూ అన్నదమ్ములు అవ్వడం విశేషమైంది. మావల పోలీస్ స్టేషన్ ఎస్సై విష్ణువర్ధన్, జైనథ్ పోలీస్ స్టేషన్ ఎస్సై పురుషోత్తం ఇక్కడే విధులు నిర్వర్తించారు. ఎన్నికల విధుల్లో భాగంగా వారిద్దరూ ఒకేచోట కనిపించడంతో కాసేపు ముచ్చటించారు.

పార్లమెంటు ఎన్నికలకు సర్వ సిద్ధం

- ముధోల్ నియోజకవర్గంలో2,54, 579మంది ఓటర్లు
- పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది
- నిర్వహణ వ్యవస్థను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్..





నవతెలంగాణ-ముధోల్

ముధోల్ నియోజకవర్గ పరిధిలోని సోమవారం నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల సంగ్రామానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రణాళిక బద్ధమైన చర్యలతో పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ఉండేందుకు గాను అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఆదివారం ముధోల్‌లోని సాంఘీక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ఆవరణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ నిర్వహణ వ్యవస్థకు చెందిన సామాగ్రిని ఎన్నికల సిబ్బందికి అధికార యంత్రాంగం అందజేశారు. ఎన్నికల సామగ్రి పంపిణి కోసం డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో31 కౌంటర్లను ఏర్పాటు చేశారు. సెక్టార్ అధికారులు రూట్ల వారిగా ఎన్నికల సామగ్రిని, సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు చేరవేశారు. ఓటింగ్ కొరకు ముధోల్ నియోజకవర్గ పరిధిలోని మండలాలు కలుపుకొని మొత్తం 311 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 2,54,579మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొననున్నారు. పోలింగ్ నిర్వహణకు గాను 1,518 ఎన్నికల సిబ్బందిని నియమించారు. ఇందులో31మంది సెక్టోరియల్ అధికారులు, 31మంది రూటు అధికారులు, 377 మంది ప్రిసైడింగ్ అధికారులు, 377 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, 754 మంది ఆదనపు పోలింగ్ అధికారులు, 150మంది విడియోగ్రాఫర్‌లు, మైక్రో అబ్జర్వర్లు, వీవీటీ, ఎంసీసీ టీమ్‌లతో పాటు అలాగే 700మంది పోలీస్ కానిస్టేబుళ్లు ఉన్నారు. 31 రూట్లు విభజించి ఒక్కో రూట్‌కు ఒక్కో సెక్టార్ ఆఫీసర్‌ను నియమించారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు అదనపు పోలింగ్ సిబ్బంది, ఒక వెబ్‌కాస్టర్ విధులు నిర్వహించనున్నారు. ఎన్నికలకు గాను మొత్తం 311 ఓటింగ్ యంత్రాలను వినియోగించనున్నారు. ఆదివారం ఉదయం వేళలో ముధోల్ నియోజకవర్గ అసిస్టెంట్ ఎన్నికల అధికారి కోమల్‌రెడ్డి, నేతృత్వంలో ముధోల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో విధులు నిర్వహించేందుకు గాను వచ్చిన ఎన్నికల సిబ్బంది. పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సామగ్రి అందించి రూట్ల వారిగా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని తరలించారు. పోలింగ్ సిబ్బందిని, ఈవీఎంలను తరలించేందుకు బస్సులను ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వచ్చి పోలీసు సిబ్బందితో మాట్లాడారు. బందోబస్తు గురించి పలు వివరాలను భైంసా అడిషినల్ ఎస్పీ కాంతిలాల్ పాటిల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సలహాలు సూచనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ముధోల్‌లో పర్యటించారు. డిస్ట్రిబ్యూటర్ కేంద్రంలో ఎన్నికల సామగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు వ్యవస్థను పర్యవేక్షించారు. నిర్వహణ వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

ఓటు వేసేందుకు గుర్తింపుకార్డు తీసుకెళ్లాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటపుడు తమతో 13 రకాల కార్డులలో ఎదైనా ఒకటి గుర్తింపు కార్డు తమ వెంట తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఓటరు కార్డు, ఆధార్ కార్డు, ఎంఎస్‌ఆర్‌ఈజీఎస్ జాబ్ కార్డు, ఫోటోతో ఉన్న పోస్టు ఆఫీస్ పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్‌పోర్ట్, ఫోటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు ఇందులో ఏదైనా ఒకటి వెంట తీసుకెళ్లి ఓటును వినియోగించుకోవాలని సూచించారు.

నేడే పోలింగ్

- ఇంటర్ గురుకుల కళాశాల వద్ద సందడి



నవతెలంగాణ-ఉట్నూర్

పట్టణంలోని కేబి కంప్లెక్స్‌లో ఇంటర్ గురుకుల కళాశాల వద్ద ఎన్నికల అధికారులు, సిబ్బంది భారీ సంఖ్యలో హాజరుకావడంతో ఇంటర్ గురుకుల కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు, ఎన్నికల సిబ్బంది కార్యాలయానికి తరలివచ్చారు. వారికీ అధికారులు ఎన్నికలపై అవగాహన కల్పించి, అనంతరం వారికి ఈవీఎం మిషన్లను, ఎన్నికల సామాగ్రిని అందజేశారు.

ఆర్టీసీ విచారణ ఫోన్ నెంబర్ ఏర్పాటు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ ఆర్టీసీ ఆదిలాబాద్, ఉట్నూర్ బస్‌స్టేషన్‌లలో విచారణ సెల్ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ కల్పన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రయాణికులకు ఆదిలాబాద్ బస్సుల వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్ 8331033707, ఉట్నూర్ 7382840047 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని మేనేజర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఆర్టీసీ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పిడుగు పాటుకు ఎద్దు మృత్యువాత

నవతెలంగాణ-ఉట్నూర్



పిడుగు పాటుకు ఎద్దు మృత్యువాత పడ్డ సంఘటన మండలంలోని లింగోజీ తాండలోని పెర్కగూడలో ఆదివారం చోటు చేసుకుంది. బాధితరైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తోట గంగన్నకు చెందిన ఎద్దు చేను నుంచి ఇంటికి వస్తుండగా శనివారం రాత్రి పిడుగు పడి ఎద్దు మృత్యువాత పడింది. ఎద్దు విలువ సుమారు రూ.50వేల వరకు ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని కోరారు.

స్వీప్ ఆధ్వర్యంలో నిత్యం చైతన్యం

- పట్టణంలో ర్యాలీతో అవగాహన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్ ఎన్నికల్లో వందశాతం పోలింగ్‌కు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. ఆదివారం స్వీప్ ఆధ్వర్యంలో పట్టణంలోని వన్ టౌన్ సమీపంలోని డిగ్రీ కళాశాల వద్ద ర్యాలీని కళాశాల ప్రిన్సిపల్ అనిత జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతిక కళాకారులు పాటల ద్వారా ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. పట్టణంలో తిరుగుతూ సోమవారం పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ ఓటేయ్యాలని కోరారు. అనంతరం అశోక్ రోడ్డులో వృద్ధ ఓటరును సత్కరించారు. ఈ సందర్భంగా డీవైఎస్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు వంద శాతం పోలింగ్‌కు చైతన్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఓటరుగా నమోదై ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా వినియోగించుకోవాలని కోరారు.

పోలింగ్ బందోబస్తు పూర్తి : ఎస్పీ

- సిబ్బందితో ఎస్పీ సమావేశం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పూర్తి బందోబస్తు చేపట్టామని ఎస్పీ గౌస్ ఆలం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని టీటీడీసీ కేంద్రంలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి, బందోబస్తు విధులు కేటాయించారు. రూట్ల వారీగా అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం రూట్ మ్యాప్‌లను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీసులు బందోబస్తు నిర్వహించాలన్నారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ కేంద్రానికి ఓటర్లు వస్తారన్నారు. మగవారికి మహిళలకు వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. నిషేధిత వస్తువులను లోనికి తీసుకెళ్లకుండా చూడాలన్నారు. అల్లర్లు సృష్టించేలా వాతావరణం కనిపిస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికల్లో ఎక్కడెక్కడ అయితే అల్లర్లు జరిగాయో అక్కడ ప్రత్యేకంగా నిఘా పెంచాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా బందోబస్తు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ఎస్పీ సురేందర్ రావ్, డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఏపీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, సీఐలు, పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.





గాలివాన బీభత్సం



నవతెలంగాణ-నార్నూర్

మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఆదివారం పూసిగూడ, తాడిహత్నూర్, గాలివాన బీభత్సానికి మెయిన్ రోడ్డుపై చెట్లు విరిగి నేలకొరిగాయి. దీంతో నార్నూర్ వెళ్లే దారిలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. చాలా చోట్ల ఇండ్లలోని వర్షపు నీరు ప్రవేశించింది. చెట్లు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

పోలింగ్ స్లిప్పులు అందజేత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదిలాబాద్, మావల మండల కేంద్రాల్లోని ఆయా గ్రామాల్లో పోలింగ్ స్లిప్పులను ఓటర్లకు బీఎల్‌ఓలు అందజేశారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలు మాట్లాడారు. ఓటు వేసేందుకు వచ్చేటపుడు ప్రతి ఒక్కరూ ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ పుస్తకం, రేషన్ కార్డు వీటిలో ఎదైన ఒక గుర్తింపు కార్డును వెంట తీసుకెళ్లాలని అన్నారు.

మేము ఓటేస్తున్నాం.. మీరు వేయాలి : కలెక్టర్

- కలెక్టర్ రాజర్షిషా
- ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేశామని.. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ప్రతి పౌరుడు 13న బాధ్యతగా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు ముఖ్యమైందని అన్నారు. జిల్లా ఎస్పీ, తాను కూడా ఇక్కడే ఓటేస్తున్నామని, ప్రజలు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదని సూచించారు. ఆదివారం పట్టణంలోని టీటీడీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను సందర్శించారు. అక్కడ పీవో, ఏపీవోలకు ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు ఆర్డీఓ వినోద్ కుమార్‌కు రిపోర్టు చేస్తు సామాగ్రిని తీసుకున్నారు. జిల్లాలోని ఆదిలాబాద్, బోథ్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 598 పోలింగ్ కేంద్రాలకు 2వేల 868 మంది పోలింగ్ సిబ్బందిని నియమించామని అన్నారు. వారందరికి ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా పోలింగ్ బూత్‌ల వారీగా ఎన్నికల సామాగ్రిని పంపిణి చేశారు. మధ్యాహ్నం ఈవీఎంల పని తీరుతో పాటు మాక్ పోలింగ్ నిర్వహరణపై అవగాహన కల్పించారు. అనంతరం ఎన్నికల సిబ్బంది ప్రత్యేక బస్సుల్లో వారికి కేటాయించిన రూట్లకు బయలుదేరి వెళ్లారు.

నేడే పోలింగ్ ఏర్పాట్లు పూర్తి..

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ 13న జరిగే పోలింగ్‌కు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల అధికారులు వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకునే లోపు ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు పూర్తి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దివ్యాంగుల కోసం వీల్ చైర్స్‌ను అందుబాటులో ఉంచడంతో పాటు వేసవిని దృష్టిలో ఉంచుకొని ఓటర్లకు తాగునీరు, టెంట్లు ఇతర సౌకర్యాలు కల్పించామన్నారు. రెండు మూడు రోజులుగా జిల్లాలో నెలకొన్న మేఘావృత వాతావరణం, వర్షసూచనల నేపథ్యంలో పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రంతో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. గత పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలో 77.9 శాతం పోలింగ్ నమోదు కాగా ఈ సారి మరింతగా పోలింగ్ శాతం పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎండల తీవ్రత కారణంగా పోలింగ్ సమయాన్ని గంటపాటు పెంచుతూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు.







నవతెలంగాణ

3

కుమురంభీం ఆసిఫాబాద్

సోమవారం | మే 13, 2024 | www.navatelangana.com

పోలింగ్ బూత్‌ను పరిశీలించిన ఏఎస్పీ

నవతెలంగాణ-కౌటాల



లోక్‌సభ ఎన్నికలు సోమవారం జరగనున్న నేపథ్యంలో ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్‌ను కుమురం భీం ఆసిఫాబాద్ అదనపు ఎస్పీ ప్రభాకర్ సాయంత్రం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకోవాలని ఎస్ఐ మధూకర్‌కు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగించుకోవడానికి పోలీసుల పాత్ర కీలకమని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ముస్తాబైన పోలింగ్ కేంద్రం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మండలంలోని 21 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేసినట్టు తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. మండలంలోని 19 పోలింగ్ కేంద్రాలతో పాటు మరో రెండు నూతన పోలింగ్ కేంద్రాలను నందిగాం, జైహింద్‌పూర్ సహా 21 పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించినట్టు పేర్కొన్నారు. 21 కేంద్రాల్లో నాలుగు రూట్లుగా విభజించి నలుగురు రూట్ ఆఫీసర్లు, నలుగురు సెక్టోరియల్ అధికారులను నియమించారు. మండలంలో మొత్తం 12236 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను ఆదివారం సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించి ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ ధోత్రే



కాగజ్‌నగర్‌లో సూచనలు చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



ఆసిఫాబాద్ : పోలింగ్ కేంద్రాలకు సామాగ్రితో వెళ్తున్న సిబ్బంది

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో జరగనున్న పోలింగ్‌కు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి ఆసిఫాబాద్ పట్టణంలోని పీటీజీ బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో జరుగుతున్న ప్రక్రియను ఎస్పీ సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), సిర్పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆసిఫాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో 356 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండ ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించేందుకు 20 శాతం అదనపు సిబ్బందిని కలుపుకుని మొత్తం 3,244 మందిని నియమించామని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 676 పోలింగ్ కేంద్రాలకు 91 రూట్లుగా విభజించి 91 మంది రూట్ అధికారులు, 91 మంది సూక్ష్మ పరిశీలకులు, 91 మంది సెక్టార్ అధికారులను నియమించామన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలను అనుసంధానం చేశామని, రూట్లలో వెళ్లే ప్రతి వాహనానికి జీపీఎస్ అమర్చడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 55 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, 61 ఇంటర్నెట్ సౌకర్యం లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చూస్తూ చేసుకోకుండా పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తు చేపడుతున్నామని వివరించారు. పోలింగ్ రోజున ఓటింగ్ కార్యక్రమంలో ఎలాంటి అంతరాయం లేకుండా అదనపు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను అందుబాటులో ఉంచామని, ఓటింగ్ యంత్రాల మార్పుపై అధికారులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగే విధంగా ఎన్నికల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసే విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానానికి సిర్పూర్ నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లతో సర్వం సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. ఆదివారం సిర్పూర్ నియోజకవర్గానికి సంబంధించి కాగజ్‌నగర్ పట్టణంలోని సెయింట్ క్లారిటీ పాఠశాలలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో జరుగుతున్న ప్రక్రియను ఎస్పీ సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్, సిర్పూర్ అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి దీపక్ తివారి, అదనపు కలెక్టర్ దాసరి వేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, ర్యాంపు సౌకర్యాలతో పాటు వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. పోలింగ్ రోజున గర్భిణులు, వయోవృద్ధులు, దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.

కాడెద్దులు దూరం..అన్నదాతకు భారం

- వ్యవసాయంలో పెరిగిన యంత్రాల వినియోగం
- ఏడాదికి ఎకరానికి రూ.3500 ఖర్చు అదనం
- కర్షకులకు తప్పని కష్టాలు

ఒకప్పుడు ఏ పల్లెలో చూసినా రైతుల ఇళ్ల ఎదుట కాడెద్దులు, పశువులు, వ్యవసాయ సామగ్రి కనిపించేవి. కాలక్రమేణా ఎడ్ల పోషణ భారంగా మారడం.. కూలీలు దొరక్కపోవడం, కూలీ రేట్లు అధికం కావడం అన్నదాతలకు భారంగా మారింది. ఎడ్లు, పనిముట్ల స్థానాన్ని ట్రాక్టర్లు, యంత్రాలు ఆక్రమించాయి. ఇప్పుడు కాడెద్దులు చాలా చోట్ల కనిపించడం లేదు. దుక్కి దున్నడం మొదలు పంట కోత వరకు, మందుల పిచికారి కోసం కూడా యంత్రాలపైనే ఆధారపడుతున్నారు. అనూహ్యంగా పెరిగిన డీజిల్ ధరలు, ఇప్పుడు రైతులకు అదనపు భారం తెచ్చిపెడుతున్నాయి. రైతులు పాత పద్ధతుల్లో సాగు చేయలేక ఆధునాతన పద్ధతులను అనుసరించలేక అవస్థలు పడుతున్నారు. సాగులో చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతుల అష్టకష్టాలపై కథనం..



నవతెలంగాణ-దహెగాం

గ్రామాల్లో గతంలో ఉన్నత పశుసంపద రోజురోజుకు క్రమక్రమంగా తగ్గిపోతుంది. దీంతో రైతులకు కాడెద్దులు దూరమై వ్యవసాయానికి ట్రాక్టర్ల వినియోగం పెరిగి అద్దె భారం రోజురోజుకు పోరిగిపోతుంది. పశువులను పోషించలేక రైతులు విక్రయిస్తుండడంతో వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న మూగజీవాల ఉనికి నేడు ప్రశ్నార్థకమవుతుంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ పనులు ప్రారంభమయ్యాయి. అనేక మంది రైతుల వద్ద కాడెద్దులు లేకపోవడంతో ట్రాక్టర్లను ఆశ్రయిస్తున్నారు. దీంతో వాటి వినియోగం పెరిగి ట్రాక్టర్ల అద్దె బారం రైతుకు అదనపు భారమవుతుంది. ట్రాక్టర్ యజమానులు దుక్కిదున్నడానికి ఎకరానికి రూ.1500, పత్తి కట్టె తియ్యడానికి ఎకరానికి రూ.వెయ్యి, కల్టివేటర్ తిప్పడానికి ఎకరానికి రూ.వెయ్యి చొప్పున డిమాండ్ చేస్తున్నారు. గత్యంతరం లేక ట్రాక్టర్ల వినియోగం తప్పడంలేదని రైతులు వాపోతున్నారు. ఏటా సాగు వ్యయం పెరగడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాల ధరలకు తోడు వ్యవసాయ కూలీల రేట్లు గణనీయంగా పెరిగాయని ఆవేధన చెందుతున్నారు.

పెరిగిన యంత్రాల వాడకం...

వ్యవసాయ యాంత్రీకరణ నేడు తారాస్థాయికి చేరింది. ముఖ్యంగా వ్యవసాయంతో పాటు మిగత పనులకు కూడా యంత్రాల వినియోగం అనూహ్యంగా పెరిగింది. ఒకప్పుడు ఏదో ఒక ఊరిలో మాత్రమే ట్రాక్టర్ ఉండేది. కానీ ప్రస్తుతం ఒక్క గ్రామంలో పదేసి ట్రాక్టర్ల వరకు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యవసాయ యాంత్రీకరణాన్ని ప్రోత్సహించడంతో పాటు యంత్ర పరికరాలకు రాయితీలు అందజేస్తున్నారు. కాడెద్దుల ప్రాధాన్యం పూర్తిగా తగ్గుతూ వస్తుంది. గతంలో ప్రతి గ్రామంలో 90 శాతం రైతు కుటుంబాల్లో కాడెద్దులు భాగంగా ఉండేవి. ప్రస్తుతం పది శాతం కుటుంబాల్లో కూడా కాడెద్దులు కనిపించడం లేదు.

అదనపు భారం..

పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో రైతులపై అదనపు భారం పడుతోంది. దుక్కి దున్నించడానికి ట్రాక్టర్ అద్దె గంటకు పనిని బట్టి చార్జీలు తీసుకుంటున్నారు. కల్టీవేటర్‌కు, డిస్కులతో దున్నితే, రోటోవేటర్ వేసేందుకు ప్లవ్ చేసేందుకు కడిగేడు చేసేందుకు గుంటు వేసేందుకు చార్జీలు పెరిగిపోయాయి. ఎకరం బీడు భూమి దున్ని పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలు సాగు చేసేందుకు రూ.8000-10 వేలు వరకు ఖర్చు వస్తుంది. సాగు ఖర్చులు పెరిగిపోవడంతో క్రమంగా సేద్యానికి దూరం కావాల్సి వస్తుంది. గడిచిన ఖరీఫ్, యాసిగితో పోలిస్తే ప్రస్తుతం పంటల సాగుకు పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఏటా ఖర్చు పెరుగుతుంది



మణికంఠ, రైతు

గతంతో పోల్చితే వ్యవసాయ ఖర్చులు చాలా పెరిగాయి. గతంలో కాడెద్దులతో అరక పట్టేవారు. ఒక్క అరకకు రూ.300 ఇచ్చేవాళ్లం. కానీ పశు సంపద తగ్గడం వల్ల ట్రాక్టర్ల వాడకం పెరిగింది. ప్రస్తుతం ట్రాక్టర్ ద్వారా ఒక ఎకరం భూమి పత్తి కట్ట తీసుడు మొదలుకొని దుక్కిదున్ని కలితి వేతలు వేయడానికి సుమారు రూ.3500 ఖర్చు వస్తుంది. దీంతోపాటు ఎరువులు, విత్తనాల ధరలు కూడా పెరిగిపోయి రైతులపై అదనపు బారం పడుతుంది.

ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో నేడు జరగనున్న లోక్‌సభ ఎన్నికలలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పోలింగ్ కార్యక్రమానికి సంబంధించి ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి వెంకటేష్ ధోత్రే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పోలింగ్ నమోదు, సమాచారాన్ని సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియపై కంప్యూటర్ ఆపరేటర్లు, అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పోలింగ్ కార్యక్రమంలో ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ శాతాన్ని సెక్టార్ అధికారుల వద్ద నుండి ప్రతి 2 గంటలకు నమోదైన ఓట్ల వివరాలు సేకరించాలని, నియోజకవర్గానికి ఒక జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక ఆపరేటర్ 3/4 సెక్టార్ అధికారుల నుండి పోలింగ్ శాతాన్ని సేకరించాలని సూచించారు. పోలింగ్ రోజు ఉదయం 9, 11, మధ్యాహ్నం 1, 3, 4 గంటలకు వివరాలు సేకరించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆపరేటర్లకు కలెక్టర్ సూచించారు. ఇన్‌చార్జిలుగా వ్యవహరించే జిల్లా స్థాయి అధికారులు ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తెలుసుకుంటు ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వద్దన్నారు. ఎలాంటి సమస్యలున్న పర్యవేక్షించే జిల్లా స్థాయి అధికారులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ అనిల్ కుమార్, జిల్లా ఆడిట్ అధికారి, ఎన్నికల విభాగం తహసీల్దార్ మధుకర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రాజ్, డిప్యూటి తహసిల్దార్ జితేందర్, ఎస్ఐసీ ఇన్‌చార్జి శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం



నవతెలంగాణ-దహెగాం

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం జరుగనున్న పోలింగ్‌కు సర్వం సిద్ధమయ్యాయి. పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం సాయంత్రానికల్లా పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. మండలంలో 43 పోలింగ్ కేంద్రాలు ఉండగా మొత్తం 142 మంది పోలింగ్ సిబ్బందితో పాటు 60 మంది పోలీస్ సిబ్బందిని కూడా నియమించినట్టు తహసీల్దార్ కవిత తెలిపారు. మండలంలో కొత్మీర్, ఇట్యాల పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. అటవీ ప్రాంతంలోని మొట్లగూడ, లోహ, రావులపల్లి, దిగిడ తదితర పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పోలింగ్ ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మాత్రమే నిర్వహించడం జరుగుతుందన్నారు.

బెజ్జూర్ : పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి తెలిపారు. మండలంలోని మొత్తం 38 పోలింగ్ కేంద్రాలకు 142 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికే ఆరు రూట్లల్లో సిబ్బందిని పంపించామని ఉదయం ఏడు గంటల నుండి 5 గంటల వరకు పోలింగ్ ఉంటుందని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

జైనూర్ : ఏజెన్సీ మండలాలైన జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో నేడు జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు అధికారులకు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం జైనూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బూత్ వారీగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. వంద మీటర్ల దూరంలో వాహనాలను నిలిపివేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ఎండ ఉండడంతో ఓటర్లకు ప్రత్యేక టెంట్లు వేసి మౌళిక సదుపాయాలు కల్పించారు. ఓటర్లు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జైనూర్ సీఐ అంజయ్య, ఎస్ఐ సందీప్‌కుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

జిల్లాలో వర్ష బీభత్సం

- విరిగిపడ్డ చెట్లు .. కూలిన ఎన్నికల సెంటర్ టెంట్లు
- తెగిపోయిన గుండి తాత్కాలిక వంతెన
- ఇంటిపై కూలిన చెట్టు తప్పిన ప్రాణహాని
- వర్షంలో ఇబ్బంది పడ్డ ఎన్నికల సిబ్బంది

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ప్రజలు, ఎన్నికల సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుండి ఎండ ఉండగా ఒకేసారి మధ్యాహ్నం మబ్బులతో పాటు నాలుగు గంటలకు సమయంలో ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. దీనితో పలుచోట్ల చెట్ల విరిగిపడడంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

విరిగిన చెట్లు, కూలిన టెంట్లు

వర్షంతో జిల్లా కేంద్రంలో పలుచోట్ల చెట్లు విరిగిపోయి రహదారులకు అడ్డంగా పడిపోయాయి జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు చౌక్ ప్రాంతం, సందీప్ నగర్ ప్రధాన రహదారిపై చెట్ల విరిగిపోవడంతో పాటు విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. చిల్డ్రన్ పార్క్ ప్రాంతంలో రేకులతో కూడిన టేల కొట్టుకు వచ్చి రోడ్డుపై పడింది. జిల్లా కేంద్రంలోని పీటీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో వేసిన టెంట్లు గాలికి కుప్పకూడిపోయాయి.

తెగిపోయిన గుండి తాత్కాలిక వంతెన

మండలంలోని గుండి గ్రామానికి వెళ్లే రహదారిలో ఉన్న వాగుపై గ్రామస్తులు తాత్కాలిక వంతెన వేసుకోగా ఆదివారం కురిసిన వర్షానికి వంతెన తెగిపోయింది. దీంతో గ్రామస్తుల కష్టాలు మళ్లీ మొదలయ్యాయి. వాహనాలు రాకపోకలు ఆగిపోయి ఇబ్బందులు పడ్డారు.

ఇంటిపై కూలిన చెట్లు..తప్పిన ప్రాణహాని

మండలంలోని తుంపల్లిలో పొలవేణి బీరయ్య ఆయన భార్య వర్షం కురుస్తుందని ఇంట్లో ఉన్నారు. ఈదురు గాలులు, వర్షానికి పక్కనే ఉన్న భారీ వృక్షం ఇంటిపై పడింది. దీంతో ఇల్లు నేలమట్టం అయింది. అయితే ఇద్దరికీ ప్రాణహాని తప్పింది. అధికారులు ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

వర్షంలో ఇబ్బంది పడ్డ ఎన్నికల సిబ్బంది

ఒకేసారి భారీ వర్షం రావడంతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సిబ్బంది ఇబ్బంది పడ్డారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఉన్న రిజర్వు సిబ్బంది టెంట్లు కూలిపోవడంతో పక్కనే ఉన్న వరండాలోకి వెళ్లారు. గుండి గ్రామానికి వెళ్లే పోలింగ్ సిబ్బంది తాత్కాలిక వంతెన తెగిపోవడంతో కమన, కన్నరగాం నుండి గుండి గ్రామానికి చేరుకున్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా వర్షానికి నీరు నిలిచిపోవడంతో సిబ్బంది ఇబ్బందిపడ్డారు. బాలుర పాఠశాలలో ఆదర్శ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు వర్షం అడ్డంకిగా మారింది.



వర్షంతో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రంలో కూలిన టెంట్



చిల్డ్రన్ పార్క్ వద్దకు కొట్టుకువచ్చిన టేల



తుంపల్లిలో ఇంటి పైకప్పుపై పడ్డ చెట్టు



సందీప్‌నగర్‌లో విరిగిపడిన చెట్టు

విధులను బాధ్యతగా నిర్వర్తించాలి

- ఎస్పీ సురేష్ కుమార్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పోలింగ్ పూర్తయి ఈవీఎంలు ఆదిలాబాద్ చేరేవరకు పోలీస్ సిబ్బంది విధులను బాధ్యతగా నిర్వర్తించాలని ఎస్పీ సురేష్ కుమార్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పీటీజీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తుకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, కేంద్రంలోకి సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు మరియు మండే వస్తువులు(అగ్గి పెట్టె, లైటర్) లాంటి నిషేధించిన వస్తువులను అనుమతించవద్దని సూచించారు. పోలింగ్ కేంద్రం వద్ద అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనిపించినా, సమస్య తలెత్తినా వెంటనే పోలీసు అధికారులకు సమాచారం అందించాలన్నారు. శాంతియుత, స్వేచ్ఛపూరిత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ సిబ్బంది కృషి చేయాలని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ సదయ్య, సీఐలు, ఎస్సైలు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

ఎన్నికలకు బందోబస్తు ఏర్పాట్లు

నవతెలంగాణ-హాజీపూర్



ఎన్నికలకు బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు. హాజీపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 30 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రితో పాటు సిబ్బందిని చేర్చామనీ పేర్కొన్నారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్‌లలో కలిపి మొత్తం 55 మంది పోలీస్ సిబ్బంది విధుల్లో ఉన్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. అందరూ విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

నేడు సాయంత్రం వరకు మండలంలో144 సెక్షన్

నవతెలంగాణ-జన్నారం



మండలంలో సోమవారం సాయంత్రం వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, జన్నారం ఎస్ఐ జి రాజవర్ధన్ అన్నారు. ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నిబందనలలో బాగంగా రామగుండం సీపీ ఆదేశాల మేరకు గత శనివారం నుంచి మండలంలో 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎక్కడ గుంపులు గుంపులుగా ఉండకూడదని ప్రభుత్వ నిబందనలు ప్రతి ఒక్కరు పాటించాలని లేని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు ప్రభుత్వ నిబందనల ప్రకారం సహకరించాలని అయన తెలిపారు. ప్రజలు నిర్భయంగా, ప్రశాంత వాతావరణంలో ఓట్లు వేయాలన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల మాయాజాలం

జిల్లాలో పని చేసే అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల నిర్వాహకులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల కింద ఉద్యోగులను తీసుకోవడం, వారికి జీతాలు ఇవ్వడంలో, ఆర్డర్ కాపీలు ఇవ్వడంలో అలసత్వం వహించడం జిల్లా పరిపాటిగా మారింది. ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా ఉద్యోగులను నియమింస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏజెన్సీల ఆగడాలకు విసిగి పోయిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు సంబందిత అధికారుల వద్ద తమ గోడు వెల్లబోసుకుంటున్నారు.

- ఆర్డర్ కాపీలు లేకుండానే పోస్టింగులు
- జీతాలు రావడం లేదంటూ ఉద్యోగుల ఆవేదన



నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లాలో అవుట్ సోర్సింగ్ నిర్వాహకుడి చేతికి చిక్కిన సెకండ్ ఏఎన్ఎంలు ఏజెన్సీ నిర్వాహకుడి పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. 2021 సంవత్సరంలో ఎన్‌హెచ్ఎం (నేషనల్ హెల్త్ మిషన్) కింద గ్రామాల్లో, ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో పని చేసేందుకు అవుట్‌సోర్సింగ్ విధానంలో జిల్లా వైద్య శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా 16 మంది సెకండ్ ఏఎన్ఎంలను ఎంపిక చేశారు. అనంతరం వారి బాధ్యత అంత జిల్లాకు చెందిన ఒక ఏజెన్సీకి అప్పజెప్పారు. అప్పటి నుంచి విధులు నిర్వహిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలకు ఇప్పటికి ఆర్డర్ కాపీలు ఇవ్వలేదు. ఏజెన్సీ నిర్వాహకుడు జీతాలు కూడా 3 నెలలకు ఒకసారి ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏఎన్ఎంలు గ్రామాలూ తిరుగుతూ నిత్యం ప్రజల్లోకి వెళ్లి వారి ఆరోగ్య వివరాలు సేకరిస్తున్నారు. పిల్లలకు టీకాల వేయడం నుంచి గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించడం, వారికి నెల నెల మందులు అందివ్వడం చేస్తున్నారు. ఎన్‌హెచ్ఎం కింద వైద్య శాఖ అధికారులు వీరిని ఉద్యోగాల్లో తీసుకున్నప్పటికీ జిల్లాకు చెందిన ఒక ఏజెన్సీకి వీరిని అప్పజెప్పారు. ఉద్యోగాల్లో చేరినప్పటి నుండి ఆర్డర్ కాపీ ఇవ్వకుండా ఏజెన్సీ నిర్వాహకులు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆవేధ వ్యక్తం చేస్తున్నారు. వారికి సంబంధించిన బండ్‌లు ఏజెన్సీకి అప్పజెప్పినప్పటికీ ఆర్డర్ కాపీ ఇవ్వాలని కోరగా తనకు సంబందం లేదంటూ వైద్య శాఖ మీకు ఉద్యోగాలు ఇచ్చిందని అంటున్నట్లు తెలిపారు. వేతనాలు సైతం ఇవ్వకుండా జీతాల్లో ఈఎస్ఐ, ఈపీఎఫ్ పేరుతో కోతలు విధిస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఈపీఎఫ్ ఖాతా నెంబర్ ఇచ్చిన వారి ఖాతాలో ఎటువంటి లావాదేవీలు చూపిస్తలేవని ఏఎన్ఎంలు చెప్తున్నారు. ఈ విషయంలో అధికారులను సంప్రదిస్తే పట్టించుకోవడం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మూడేండ్లుగా విధులు నిర్వహిస్తున్న తమకు ఆడర్ కాపీ ఇవ్వకుండా ఉద్యోగాలు చేయిస్తున్న దుర్గం ఏజెన్సీని దర్దు చేసి తమకు ఎన్‌హెచ్ఎం పథకం ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరుతున్నారు.

అన్ని ఏజెన్సీలది ఇదే పరిస్థితి

జిల్లాలోని అన్ని అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీల పరిస్థితి ఇలానే ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలో సృష్టి, అక్షర, కృష్ణ ఆవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. ఉద్యోగులను మభ్య పెట్టి వారికి ఎటువంటి ఆర్డర్ కాపీలు ఇవ్వకుండానే ఉద్యోగాలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో కలెక్టరేట్‌లో స్లీపర్స్, గార్డెనర్స్, కింది స్థాయిలో పని చేసేందుకు ఉద్యోగులను నియమించారు. ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్న ఒక్క ఏజెన్సీని కలెక్టర్ రద్దు చేశారు. అదే కోవకు చెందిన కొన్ని ఏజెన్సీల ఉద్యోగులు మెడికల్ కాలేజ్, ప్రభుత్వ ఆస్పత్రి, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్నారు. వారికి కూడా ఏజెన్సీ నిర్వాహకులు మూడు నెలల వరకు వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అటెండెన్స్ ప్రకారం ప్రభుత్వం ఏజెన్సీలకు ప్రతి నెల సమయానికి వేతనాలు చెల్లిస్తున్నా సదరు ఏజెన్సీలు మాత్రం ఉద్యోగులకు వేతనాలు ఇవ్వడం లేదని బాధితులు పేర్కొంటున్నారు. ఏజెన్సీల మాయలో పడి మోసపోయిన బాధితులు మంచిర్యాలలో ఎందరో ఉన్నారు. అధికారులు ఇప్పటికి అయిన స్పందించి జిల్లాలో కొనసాగుతున్న అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీలపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

ఏజెన్సీ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చాం

కె వెంకట రమణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి



జిల్లాలో ప్రభుత్వ ఆమోదితం పొందిన ఏజెన్సీలే పనిచేస్తున్నాయి. కొంత మంది నిర్వాహకులు ఉద్యోగులకు సమయానికి వేతనాలు, ఆర్డర్ కాపీలు ఇవ్వకుండా పని చేయించుకుంటున్నట్టు మా దృష్టికి వచ్చింది. సదరు ఏజెన్సీ నిర్వహకులకు నోటీసులు అందిస్తునాం. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పని చేసే ఏ ఏజెన్సీ అయినా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటాం.

సీఎంపీఎఫ్ చట్టంలో సవరణ..?

- రాష్ట్రపతి ఆమోదంతో ఉభయ సభల్లో ఆమోదం..!

నవతెలంగాణ-జైపూర్

1948 సంవత్సరంలో ఏర్పాటైన బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) చట్టంలో సవరణలు చోటు చేసుకోబోతున్నట్లు తెలుస్తోంది. కార్మికుల ప్రయోజనాన్నిదృష్టిలో పెట్టుకుని 76 సంవత్సరాల నాటి సీఎంపీఎఫ్ చట్టం సవరించడం ద్వార కార్మికులకు న్యాయం చేకేరేవిధంగా ఉండాలని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల జరిగిన కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ బోర్డులో నూతన చట్టం రూపొందించే ప్రతిపాదనను తీసుకొచ్చింది. ఇందుకు అంగీకరించిన ట్రస్ట్ బోర్డు చైర్మెన్ అమృత్ లాల్ మీనా ఇందుకోసం కన్సల్టెంట్‌ను నియమించేందుకు సీఎంపీఎఫ్ఓ సన్నాహాలు సిద్ధం చేసినట్లు తెలిసింది. చట్ట సవరణ ప్రతిపాదిత నూతన చట్టం సిద్ధమైన తరువాత పార్లమెంట్ ఉభయ సభలతో పాటు రాష్ట్రపతి ఆమోదం అనివార్యమని విశ్లేషకులు భావిస్తున్నారు. నూతన చట్టం అమలులోకి వస్తే బొగ్గు గని కార్మికుల పీఎఫ్, పెన్షన్ స్కీంలో మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది. 76 సంవత్సరాల క్రితం రూపొందించిన ఈ చట్టంలో ఎప్పటికప్పుడు సవరణలు చేస్తుండగా కేంద్ర ప్రభుత్వం, బొగ్గు మంత్రిత్వశాఖ జారీ చేసిన కొత్త ఉత్తర్వులను అమలు చేసేందుకు చట్టంలో గల సెక్షన్లు, సబ్ సెక్షన్లలో మార్పులు కూడ అనివార్యమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా కొత్తగా రూపొందించిన సీఎంపీఎఫ్ చట్టంలో ఇప్పటికే ఉన్న నిబంధనల స్థానంలో కొత్త నిబంధనలు జోడించబడుతాయని ఇందుకోసం సన్నాహాలు మొదలైనట్లు సంబంధిత శాఖ కమీషనర్ వెల్లడించినట్లు తెలిసింది. అదేవిధంగా బొగ్గు పరిశ్రమతో సంబంధం ఉన్న కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్)తో పాటు పెన్షన్ స్కీంలలో కూడా మార్పులు చోటు చేసుకోవడం తప్పకపోవచ్చు. అయితే ప్రస్తుత నిబంధనలను సమీక్షించిన తర్వాత పాత కొత్త మార్పులతో బొగ్గు మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ సవరింపుతో కొత్త పెన్షన్ స్కీం అమలులోకి వచ్చే అవకాశం ఉటుందని తెలుస్తోంది.

కార్మికులను మోసం చేస్తున్న గుర్తింపు సంఘాలు

- హెచ్చరిస్తూ లేఖ విడుదల చేసిన మావోయిస్ట్ పార్టీ

నవతెలంగాణ-హాజీపూర్

గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు కార్మికులను మోసగించే పనులు మానుకోవాలని మావోయిస్ట్ పార్టీ సింగరేణి కోల్ బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ ఆదివారం విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. గత 20 రోజులుగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటుతుందండంతో కార్మికులు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. కార్మికుల సంక్షేమం పట్టించుకోని సింగరేణి ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. పైరవీలకు అలవాటు పడి తప్పుడు సలహాలు ఇస్తూ కార్మికుల హక్కులు, సౌకర్యాలను యాజమాన్యానికి తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. వివిధ కండిషన్లతో కార్మికులపై పనిభారం పడుతుందన్నారు. పని గంటల్లో రెండు గంటల సమయాన్ని తగ్గించి, టైమింగ్ మార్చి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాస్తు మోసపూరితంగా వ్యవహరిస్తున్న ఐఎన్టీ యూసీ, ఏఐటీయూసీ నాయకులను కార్మికులు నిలదీయాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల విధులు హాజరయ్యే సింగరేణి సిబ్బందికి ఓడీ ఇవ్వాలి

నవతెలంగాణ-నస్పూర్

ఎన్నికల విధులకు హజరయ్యే సింగరేణి సిబ్బందికి(క్లరికల్, సెక్యూరిటీ) ఓడీ అవకాశం కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ 2024 సందర్భంగా సింగరేణి యాజమాన్య ఆదేశానుసారం 10వ తేదీ నుంచి ఎలక్షన్ బందోబస్తు డ్యూటీకి ఉపయోగించుకోవడం జరుగుతుందని, ఈ బందోబస్తు డ్యూటీలను ఆన్ డ్యూటీగా పరిగణించకుండా స్పెషల్ లీవ్‌గా పరిగణించడం వలన ఆ నాలుగు మస్టర్ల ద్వారా పెయిడ్ హాలిడే, సంవత్సరంలో వచ్చే స్పెషల్ ఇన్సెంటివ్, ఇతర ఆర్థికపరమైన అంశాలు వర్తించకుండా పోతున్నాయన్నారు. దీనివలన ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందన్నారు.

మండలంలో 54 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని 29 గ్రామపంచాయతీలలో మొత్తం 54 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మండల తహసీల్దార్ సి రాజ మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలోని ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 8 మండలాల్లో కెల్లా, మొత్తం 309 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయగా అందులో జన్నారం మండలంలో 54 బూత్లు ఏర్పాటు చేశామన్నారు. మండలంలో మొత్తం 21154 పురుష ఓటర్లు ఉండగా 22,181 మహిళల ఓటర్లు ఉన్నారన్నారు. మొత్తం మండలంలో 43335 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ బూతులలో కావలసిన సిబ్బంది సామాగ్రినితో చేరుకున్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిజాయితీతో తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ప్రజలను కోరారు..

నియోజకవర్గ పరిధిలో బందోబస్తు ఏర్పాట్లు పూర్తి

- జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-జైపూర్

పార్లమెంట్ ఎన్నికల నిర్వాహణలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గం పరిధిలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. రిజర్వ్డ్ ఏసీపీతో పాటు ఛత్తీస్‌ఘడ్ నుంచి వచ్చిన ఏసీపీతో కలిసి ఆదివారం చెన్నూర్ నియోజకవర్గం పరిధిలో బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన 280 పోలింగ్ స్టేషన్లలోఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా 600 మంది పోలీసు సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారని వెల్లడించారు. సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించిన 27 పోలింగ్ స్టేషన్లతో పాటు తీవ్రవాద ప్రభావిత 10 పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. పోలింగ్ విధుల్లో 10 మంది సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, 30 మంది సబ్ ఇన్స్‌పెక్టర్లు, 100 మంది సీఆర్‌పీఎఫ్ పోలీసులు, 50 మంది తెలంగాణ స్పెషల్ పోలీసులు, 100 మంది శిక్షణలో ఉన్న పోలీసులు, రెగ్యులర్ పోలీసులు, ప్రత్యేక నిఘా బృందాలు, గ్రేహౌండ్స్ బృందాలతో పాటు చత్తీస్‌ఘడ్ నుంచి వచ్చిన మరో 150 మంది పోలీసులు 28 రూట్లుగా విభజించిన నియోజకవర్గం పరిధిలో బందోబస్తు పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రక్రియ పూర్తికి శాఖ పరంగా బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు విధుల్లో పాల్గొంటున్న పోలీస్ అధికారులతో పాటు సిబ్బందికి ఈ క్రమంలో దిశానిరేషం చేయడం జరిగిందని తెలిపారు.

కేంద్ర బలగాలతో బందోబస్తు

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా
- రామగుండం సీపీ ఎం శ్రీనివాస్



నవతెలంగాణ-నస్పూర్

రామగుంరం కమీషనరేట్ పరిధిలోని రెండు జిల్లాలో సోమవారం జరుగనున్న పోలింగ్ సందర్భంగా కేంద్ర బలగాలతో బందోబస్తు నిర్వహిస్తునట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. భారత ఎన్నికల సంగం ఆదేశాల మేరకు రామగుండం కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో ఉన్న 6 డిస్ట్రిబ్యూవెన్ సెంటర్ల నుంచి సెక్టార్ అధికారులు, పోలీస్ రూట్ ముబైల్ అధికారులు, ఆర్మడ్ అధికారులతో పోలింగ్ అధికారులను పోలింగ్ పరికరాలను పోలింగ్ లొకేషన్లకు పటిష్టమైన భద్రతతో తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గం జేఎన్‌టీయూ ఇంజనిరింగ్, పన్నూర్, రామగిరి మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను, మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల నియోజక వర్గం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మంచిర్యాల, బెల్లంపల్లి నియోజక వర్గం, జడ్పిఎస్ఎస్ బజార్ ఏరియా బెల్లంపల్లిలోని పోలింగ్ పరికరాలు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సీపీ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు సిబ్బందికి పోలింగ్ బందోబస్త్, భద్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల పోలింగకు పటిష్టమైన భద్రత బందోబసు ఏర్పాట్లు చేశామన్నారు. ఇందులో భాగంగా 832 సివిల్ ఫోర్స్, 384- వింగ్స్ ఫోర్స్, 300-హోమ్ గార్డ్స్, 300- శిక్షణ కానిస్టేబుల్స్, 700- చతిస్గడ్ రాష్ట్రానికి చెందిన హోమ్ గార్డ్స్, 91-ఎస్సీసీఎల్ పీసీ, 64- స్పెషల్ పార్టీ సిబ్బంది, 12-సీటీసీ వరంగల్, 90-ఎన్సీసీ క్యాండేట్స్, 443- ఐదు కంపెనీల కేంద్ర బలగాలు మొత్తం 3300 మందినీ పోలింగ్ బందోబస్త్‌కు వినియోగించినట్లు తెలిపారు. పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచానీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు మానిటరింగ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు.

పోలింగ్‌కు వేళాయే..



నవతెలంగాణ-మంచిర్యాల

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునే సమయం రానే వచ్చింది. నేడు జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలకు అధికార యంత్రంగం అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. సోమవారం మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి మూడు నియోజక వర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. సమయం ముగిసే వరకు క్యూ లైన్‌లో ఉన్న ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించనున్నారు. అధికారులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డుల్లో ఏదైనా చూపించి ఓటు హక్కును వినియోగించికునే అవకాం కల్పించారు. ఆదివారం సాయంత్రం వరకు నియమించిన ఎన్నికల సిబ్బంది సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. అధికారులు దివ్యంగులకు పోలింగ్ సెంటర్‌లకు చేర్చేందుకు వాలంటీర్లను నియమంచడంతో పాటు వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అధికారులు సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎప్పటికి అప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కలెక్టర్ బాధవత్ సంతోష్, జిల్లా పరిధిలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో పోలింగ్ పకడ్బంధీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. రిటర్నింగ్ అధికారులు, కేంద్ర రాష్ట్ర బలగాలతో గట్టి బందోబస్తు నిర్వహించగా 144 సెక్షన్ అమలు చేశారు.

జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెట్లలో 741 కేంద్రాలు

మంచిర్యాల ,బెల్లంపల్లి , చెన్నూర్ మూడు అసెంబ్లీ నియోజక వర్గాలు కలిపి 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో 49 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా అధికారులు గుర్తించారు. మొత్తం కేంద్రాలకు 888 పోలింగ్ సిబ్బంది, ప్రొసిడింగ్ అధికారులుగా 1776 మంది, ఇతర ప్రొసిడింగ్ అధికారులు 99 మంది ని సూక్ష్మ పరిశీలకులుగా నియమించారు. సిబ్బంది ఆదివారం ఉదయమే మంచిర్యాల లోని ప్రభుత్వ జూనియర్ కళశాల మైదనంలో ఏర్పాటు చేసిన ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకున్నారు. రామగుండము సీపీ ఎం శ్రీనివాసులు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల సామాగ్రి పంపిణీని పరిశీలించారు. మంచిర్యాల కలెక్టర్ సిబ్బందికి బ్యాలెట్ యూనిట్లను పంపిణి చేశారు. ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది తమకు కేటాయించిన సామగ్రితో ఎవరి రూట్ వాహనాల్లో వారు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.









